అర్పణ

లోకోద్ధారకుఁ డగు నాగేశ్వరుఁడు
దీనిని బరిగ్రహించి యనుగ్రహించుఁగాక.

విజ్ఞప్తి

ఇది పాలవెల్లి. పుణ్యజనులును, సుమనస్కులును నాగేశ్వరునిసాహాయ్యమున దీనిని మథింతురుగాక.

సర్వజ్ఞుఁడు హాలాహలమును గంఠమునం దణఁచియుంచి, చంద్రుని శిరసావహించుఁగాక.

పురుషోత్తమున కిది గృహలక్ష్మిప్రద మై ప్రకాశించుఁగాక.

అమృతపానము చేసి విబుధు లమృతత్వము నొందుదురుగాక.

విషయసూచి

పాలవెల్లి

౧

కవిత

ప్రకృతిసౌందర్యంబు, పరమేశుమహిమ
పరికించువేళ నాప్రక్క నిల్చుండి,
యాశ్చర్య మానంద మనుభవింపంగ
నాకుఁ దోడయి వచ్చి ననుఁ బ్రోచినావు
నాశోకమునందైన ననుఁ గూడినావు.
నీకు నాకును భేదంబు లేక యేవేళ
నీవె నే నగుచు నేనె నీ వయి యుండి,
యద్వైతభావంబు నందియున్నాము.
తండ్రికాలంబునఁ దాతకాలమునఁ
దండ్రితాతల, తాతతాతల, వారి
తండ్రులకాలానఁ దరతరంబులను,
మాయింట నీ వుండి మముఁ గాచినావు,
మాయింటి వేల్పవై మముఁ బ్రోచినావు,
మాయింటిరాణివై మ మ్మేలినావు;
ఏకారంబు నైన, నేవేళ నైన,
నిను మేము కొల్వని నిముసంబు లేదు,
నీవు మ మ్మరయనినిముసంబు లేదు.

బాల్యంబుననె తండ్రిఁ బాసి యున్న పుడు
మాకు దిక్కయి నీవు మముఁ బెంచినావు.
చదువుసాములు నేర్పి ముద మిచ్చినావు;
అల్లారుముద్దుగా సరసి నేవేళఁ
దల్లివై పోషించి తని వొందినావు;
మాకన్న ముందుగా మాయింటఁ బుట్టి
పెద్దక్క వై మాకుఁ బ్రియ మిచ్చినావు;
ఆటలఁ బాటల నలరుఁదోఁటలను,
జెల్లెల వై ముద్దు చిల్కించినావు;
మనసున మనసును, దనువునఁ దనువు
నాత్మ నాత్మయుఁ జేర్చి యర్ధాంగి వౌచుఁ
గష్టంబులందు సుఖంబులయందు,
నను విడనాడక, నాప్రేమాల నిల్పి,
యానందదుఃఖ, దుఃఖానందములను
ననుఁ గూడి భరియించి, ననుఁ బెంచినావు;
ముద్దులు గురియుచు మురియుచు వచ్చి
నాముద్దుబిడ్డ వై ననుఁ గాచినావు;
నాగృహలక్ష్మిరో నాయింటిరాణి
నాముద్దుఁజెల్లెలా, నాముద్దుబిడ్డ,
నావేల్పు, నాయక్క, ననుఁ గన్నతల్లి
కవితామతల్లి! న న్గాపాడు తల్లి,
నాకల్పవల్లిరో, నీకు జేజేలు.

కవీశ్వరునిగానము

ప్రకృతి మెప్పింప నీశ్వరుని మెప్పింపఁ
గవి యొనర్పంగ లేనికార్యంబు గలదె?
చూడఁ గష్టం బైనచోటులం జూడ
వినఁగఁ గష్టం బైనవింతలన్ వినఁగఁ
గవియె చాలును గాక కలఁడె వేఱొకఁడు!
తలఁపఁ గష్టం బైనతలఁపులం దలఁపఁ
బాడఁ గష్టం బైనపాటలం బాడఁ
గవియె నేర్చును గాక కలఁడె వేఱొకఁడు?
కవి చేయఁగా లేనికార్యంబు కలదె?

* * * * *

వేసవి దీర్ఘమై వెడలిపోదయ్యె;
విమలప్రతాపంబు వెలుఁగ సూర్యుండు
వేయిచేతులతోడ విరఁజల్లె నగ్గి;
డస్సిన తెరువరి డప్పి తీర్పంగఁ
బానీయ మీయక వరుణుండు డాఁచె;
ఊపి రాడుట కైన నొక్కింత లేక
గాలి యెం దుండెనో కానరాదయ్యె;
కన్నెత్తి తన్నింత కననైన వలను

కానిచందంబున గగనంబు తోఁచు;
సరసఁ జేరిన ప్రాణిఁ జలి-చీమఁగొలె
మలమల మాఁడ్చుచు మహిఁ మండుచుండ
పగలు రే యనక కీల్లు పంచభూతములు
పగలు చూపుచు నుండఁ బ్రబలు తెల్లల్లా
దినములు సాగించుకొను చుండె; * * *
* * * ఇట్లు
చనియెను రథయాత్ర; చనియె శ్రావణియు;
అతిలోభి చందాన పట్టిట్టు చూచి
వసువుల నొక్కొక్కవసుధయుఁ దోసఁగ,
నాకులపా శైన, హాలకర్మ మిగుల
నాకులపాటుత్తో నందంపు సాగ;
గణనాయకచతుర్థి కడచనెఁ గాని
యణఁగ దావంత యూవంతయు; * * *
* * * నపుడు
నిఖిలలోకము బాధ నిజబాధ గాఁగ
నరయు చుండిన కవీశ్వరుఁ డొక్కరుండు
పొలములఁ గనుఁగొంచుఁ బోయి యాడాడఁ
దల ప్రేలఁగా నైచి వెలవెలఁ బాఱ,
కార్చుట కొక్కింత కన్నీరు లేక

వంత నొందుచు నున్న వరికన్నెఁ జూచి
వరికన్నె కాపత్తు దరిగొన్న కతన
గుండియల్ తటతట కొట్టుకాడంగ,
మది దిగుల్ సెందంగఁ, బెదవు లెండంగ,
విన్నఁబా టొందవంగ, వెడనవ్వు నవ్వి
యీమూల నామూల నేడ్చు చున్నట్టి
కాఁపుఁగన్నెలఁ జూచి కడుజాలి నొంది
కళ్లంబుదరి నొక్కగట్టుపై నున్న
నున్నఁగాయలపొన్న గున్నక్రీనీడఁ
గూర్చుండి ధ్యానించి కొంత సేపటికి
భావంబులోనుండి పై కుబ్బురీతిఁ
గన్నీళ్లు కాల్వ లై కాఱుచుండంగ
నీరెలుంగునఁ గంఠ మెత్తి యేమేమొ
పరమేశ్వరునిఁగూర్చి పాడఁగాసాగె.

* * * * *

* * * * *

ఏపాట పాడెనో యీశ్వరుం డెఱుఁగుఁ
బ్రకృతి యుప్పొంగినపగిదిఁ గన్పట్టె
ఆపాటఁ గలయర్థ మరసి కాఁబోలు
రామ రామా యంచు రాచిల్క యొకటి

పొన్న పైకొమ్మపై పొంచుండి పలికె;
ఏమూలనుండియో యేతెంచి బల్లి
కృష్ణ కృష్ణా యంచుఁ గోకిలం బల్కె;
ఎందుండియో వచ్చి యెసఁగుగా వ్రాలి
వాసుదేవా యంచుఁ బలికెను గ్రద్ద;
ప్రక్కపుట్టలనుండి ప్రాఁకుచుఁ వచ్చి
యుస్సుస్సు రనుచుండె నురగం బొకండు;
కలఁత నొందుట నేమొ తల యూఁచసాగె
నెదుటిగట్టున నున్న యీఁతచెట్టొకటి
డాఁగినగుహనుండి డాయ నేతెంచి
పలుకరింపఁగ వచ్చెఁ బవనదేవుండు;
అంబరకాంత నీలాంబుదాంబరము
మోమున సిగ్గుతో ముసుఁగిడి యుండ
దానిచాటునకుఁ బోయి దాఁగె సూర్యుండు;
పాటలో భావంబు భావించి యిట్లు
ప్రకృతియుత్తలపాటు భంగపాటొంద
సానుభూతిని దేవుఁ డశ్రువుల్ రాల్చె
ననురీతిఁ బైనుండి యమృతంబు గురిసె;
తాపంబు చల్లారె దానఁ బ్రాణులకుఁ
గోపంబు చల్లారెఁ గువలయంబునకు.

ముసుఁగూడ్చి గగనంబు ముసిముసి నవ్వ;
తనప్రతాపము తగ్గి తరణి కన్పట్టె.
పిల్లతెమ్మెర వచ్చి మెల్లఁగా వీచి
యెల్లరయుల్లముల్ చల్లఁగావించెఁ;
దల యెత్తి వరికన్నె కలకలలాడి
యానందవారి నోలాడుచు నుండె;
వరికన్నె మోదంబు పరికించి యప్డు
డాకాఁపుఁగన్నియ లందందు నెందు
నాటలాడుచు మేలిపాటఁ బాడుచును
బరుగెత్తసాగిరి పరితోష ముప్పఁ;
బరమేశ్వరునికృపావైచిత్రి కలరి
పాటఁ బాడుచుఁ గవీశ్వరుఁ డింటి కేఁగె.

* * * * *

ప్రకృతి మెప్పింప నీశ్వరుని మెప్పింపఁ
గవి చేయఁగా లేనికార్యంబు గలదె?

ప్రకృతిసౌందర్యసౌభాగ్యంబుఁ జూచి
పరమేశ్వరుని ప్రేమ వైచిత్రిఁ జూచి
మనుజునిభాగ్యంపు మహిమంబుఁ జూచి
యానందవార్ధి మున్గాడు చున్న న్నా
డాకస్మికంబుగా నవతార మంది
క్రొత్తవన్నెలతోడఁ గ్రొమ్ముగ్గు - లల్లి
ప్రాఁతవిచారముల్ సెలు తలంగులుగఁ
పై ప్రాలి యానందభంగం బొనర్చి
మానఁబాఱినపుండ్లు మఱల రేఁపుచును
భరియింపఁగా రానిబాధలం బెట్టి
ననుభవించినవాఁడ సాక్షి దీనికిని.

*　　*　　*　　*　　*

శ్రీవిష్ణుపదసమాశ్రితుఁ డైనకతనఁ
జండప్రతాపనిస్తంద్రత్వ మొప్పఁ
దపనాహ్వయంబు సార్థకము గావించి,
భరియింపఁగా రానికరములం బట్టి
సరసులజీవసర్వముల నింకించి,
సకలారి సమ్మోదసంధాయి యగుచుఁ,

కువలయపీడ నిష్కూటముగాఁ జేసి
క్రోధంపు వీరంపు ఘోరంపు రీతి
ప్రకటించి ప్రకటించి పరిపాలనంబుఁ
గావించి కావించి ఘనతఁ జూపించి
కాలవశంబునఁ గాంతి యడంగ
నినుఁ డస్తమించె; * * * * * *
* * * * * చల్లనిరాజు వచ్చె
పాలు పొంగినయట్లు పండువెన్నెలలు
నాల్గుమూలల నిండి నలు వొందసాగ
శాంతరసంబున జగతి రంజిల్లె;
ప్రహ్లాదనంబునఁ బ్రకృతి యుప్పొంగ.

* * * * *

నిమ్మ దాలెమ్మలకొమ్మల కమ్మఁ
దావులం దావులం దాఁ గొల్లఁగొట్టి
పిల్ల తెమ్మెరబంటు మెల్లఁగా వచ్చి
తనపాదములకు సప్పన సేయు చుండఁ
దనదుసౌరభ్యంబు, తనదుసంపత్తి
వ్యాపించు చుండ, నవ్యామోద మైన
మాలతీయువతి సమ్మానంబుతోడఁ
గైదండ యొసఁగి ప్రక్కను నిల్చియుండ,

సన్మార్గచారి నైను బా నొందుఁగాఁ
ప్రాణేశ్వరుండు మోహాపుఁ బూవుఁదోఁట
దనుఁ జూచుచుండఁ దెల్లనిపాలమీఁది
మేన నిండుగఁ దాల్చి మించి గోరంటి
చెంబేలికన్నియ చేఁ బూని నిలిచి,
శృంగారరసము మూర్తిని దాల్చినట్టు
లానందమున నూఁగులాడుచు నుండ.
శేరాణియందంబు ప్రీతితోఁ గాంచి
యచ్చెరు వందుచు నచటఁ గూర్చుంటి;
తలపోఁత లెన్నెని కలుగఁగాసాగె.

*   *   *   *   *

హా పరమేశ్వరా, హా కన్న తండ్రీ,
యీరీతి నీకృపాదృష్టి నాపైని
గనుపట్టఁగాఁ జేసి ననుఁ బ్రోచినావె?
చలువవెన్నెలలోని తెలినిగ్గుఁ గూడి
యలమి, వింతలు గొల్పు నాకురంగులను
గనుల కానందంబుఁ గలిగించినావు;
పిల్ల తెమ్మెర యూఁచ మెల్లఁగా నూఁగి
పువ్వుల నవ్వులపొలుపు చెన్నొంద
వలపులం గొల్పి కొమ్మలు పాడుచుండు

మిక్కిలి సన్నంపుమేలిపాటలను
జెవుల కానందంబు చేకూర్చినావు;
తలిరుగుత్తుల వీడి తముఁ గూడి వచ్చు
తేనెబొట్టులతోడి తేఁకువ గుత్తియు
మంచుబిందువుల కమ్మందనంబులను
మేని కానందంబు మేకొల్పినావు;
రాలక కొన్నియు, రాలి కొన్నియును,
రాలి రాలక కొన్ని లీలలం జూపి,
పూలు చల్లుచు నున్న మేలితావులను
ముక్కున కానందమును గూర్చినావు;
గుత్తుగుత్తులు గాఁగఁ గొల్లకొల్లలుగఁ
గూర్చి యమర్చిన తీయని పండ్ల
జిహ్వ కానందంబు చేకూర్చినావు;
ఇంద్రియంబులను నా కిచ్చియున్నందు
కింత యానందంబు నిచ్చియున్నావు.
నీ ప్రేమ యెంతని నిలిపి వర్ణింతు?

* * * * *

నీ ప్రేమయే యందు నిలిచి కన్పించు,
నీ ప్రేమయే యందు నిలిచి విన్పించు,
నీ ప్రేమయే యందు నిలిచి స్పృశించు,

నీ ప్రేమయే యెందు నిలిచి వాసించు ;
నీ ప్రేమయే యెందు నిలిచి సూచించు;

* * * * *

ఇంద్రియంబులతోడ నెఱుఁగఁగఁ గాని
వివరింపలేను నీ ప్రేమతత్త్వంబు;
ఏయింద్రియమ్ముతో నెట్లు నీ ప్రేమ
యనుభవింతునో దానిఁ గనుఁగొనంజాల
కందునో విందునో కనలేను * *
* * * దాని
యందంబు చందంబు సరసిరో లేను
విందునో తిందునో వివరింపలేను;
కాని నీ ప్రేమయే కననవచ్చు నెందు
విరులగుత్తులలోన విన్నయట్లుండుఁ
గమ్మఁదావులలోనఁ గన్నయట్లుండు
తేటవెన్నెలలోనఁ దిన్నయట్లుండు;
గానబుమంచునను మూర్కొన్నయట్లుండుఁ;
గోమరుటాకునను దార్కొన్నయట్లుండు;
వేళాం టెఱుంగ నీ ప్రేమయే కాని;
వేళాంతు తలఁప నీ ప్రేమయే కాని;
హా, నాయదృష్టమే మనవచ్చుఁ దండ్రీ;

ననుఁ గోటిధన్యుఁ జున్నాఁడ నా తండ్రి !
ధన్యుండ, ధన్యుండ, ధన్యుండ నేను
నాదుభాగ్యము భాగ్య మౌఁ దండ్రి * * *
* * * * * యంచుఁ
చిత్తంబులో నిట్లు చింతించుచుండి
యానందపారవశ్యమున నే మఱచి
కూర్చుంటి—కూర్చుంటి—కూర్చుండి యుంటి

* * * * *

* * * * *

ఎంతసే పుంటినో యెఱుఁగ నింతేని;
ఇంతలో—అక్కటా—యేకతంబునను
గీర్వాణికొమ్మ తా రివ్వునఁ గదలె;
పూవులు మంచుఁదుంపురులతోఁ గలసి
జలజల మంచుఁ బెద్దచప్పుడు చేసి
నెమ్మేనిపై రాలి నిలు వెల్లఁ దడిసె,
పారవశ్యంబునఁ బడి యున్న నాకుఁ
జప్పున నొక్కింత చైతన్య మబ్బె;
ఆకస్మికంబుగా నిట్లు చైతన్య
మబ్బినయపుడు నాయంతరంగంబు
లోకాంతరమున—ఆలోకమార్గమున—

వేఱొక్క-దృశ్యంబుఁ బెట్టు నాయమునాఁటు;
ఆనంద మది యదృశ్యం బయ్యెన్; * * * *
* * * * * * అంతే

గుండె జల్లనెఁ గంటనుండి నీర్కాఱెఁ
గాళ్లును జేతులుఁ గంపించె నాఁగానె

* * * * *

అట్టిపున్నమరాత్రి—అట్టిపూఁదోఁట
అట్టివెన్నెలలోన—అంతే హఠాత్తుగ—
అనుఁగుబిడ్డకరంబు నందె నిల్చున్న
యాత్మేశ్వరీరూప మది తోఁచె నెదుట

* * * * *

ఎన్ని యేం డ్లయ్యె నాయింటినిఁ బాసి
కల నైన నొకసారి కనఁబడదయ్యె;
నిలిచినఁ గూర్చున్న నిదురవోయినను
జెలులతో ముచ్చటల్ పలుకు చుండినను
ఏకాంతమున నుండి యీశ్వరుం గొలిచి
ధ్యానించు చున్నను, ప్రార్థించు చున్న
నేమి తలంచిన నేమి చేసినను
ప్రియురాలు హృదయంబు వీడ దెన్నఁడును
బిడ్డడెందంబును విడువ దెన్నఁడును

సంతసంబు పైచినపగిది నివ్వెఱను
నను వీడి పోయిననాఁటనుగోలె
నెంత చింతించిన నెంత కోరినను
గాంతయుఁ బిడ్డయుఁ గన్పడకుండ్రి
కత మేమొ యీ నేఁడు కన్పట్టి రెదుట

* * * * *

తన కొక్క చెలియ కైదండ యొసంగఁ
జెంత నిల్చినబిడ్డచేయి చేఁబూని
నా ముద్దుటింతి కన్పట్టె నాయెదుట
పలుకరింపఁగ లేదు పలు కాడ లేదు
నిశ్చేష్టయగుచు కాంత నిలుచుండె బ్రేమ
నెదుట నొప్పుచు నున్న దృశ్యంబు చూచి,
చేఁగలంచినరీతిఁ జిత్తంబు కలఁగె.
ప్రాణేశ్వరీయంచుఁ బలుకరించినను,
బలుకాడదయ్యె నా ప్రాణవల్లభయు;
కన్నతల్లియంచుఁ గరములఁ జాఁచఁ
గరము లందియ్యదు కన్నఁబిడ్డయును,
క్షణమాత్ర మీరీతిఁ గన్నులయెదుట
నీదృశ్య మిట్లుండి యెడఁబాసె మఱల;
సంపూర్ణమైనట్టి చైతన్యమబ్బె.

* * * * *

ఆకసంబునఁ జంద్రుఁ డెట్టులో యుండ;
వెన్నెల యట్టులే వెలుఁగుచు నుండ;
పిల్లతెమ్మెర యట్లు వీచుచునుండ;
ప్రియయును జెలికత్తె బిడ్డయుఁ గూడి
మాయ మైపోయిరి, మరికిఁ గానరారు.

అవల మాలతియును, నినుఁ జేరఁ జేరి
యొనయంగ, గోరాని యున్నతియట్లు
కన్పట్టు చుండఁగ నా కన్నులకట్టు.

కాంతయు బిడ్డయుఁ గన్పట్టినపుడు
మేమి భావంబులు హృదయంబులోన
జనియించెనో చెప్పఁజాల నన్నెట్టి
ఆనంద మయ్యెనో, యెన్నఁడును నాకు
వంతయే యయ్యెనో వచియింపఁజాలఁ;
బలుక శక్యము కాని భావంబు వెలుఁగ;
నిముసంబు మాత్రమే నిలిచె నాకది;
అంతలో నాభావ మది యస్తమించె;
పూర్ణచైతన్యంబు పొడమినంతటను
స్పష్ట మాభావంబు పైకిఁ గన్పట్టె.

* * * * *

* * * * *

సంతసంబు వైచినపగిది నిర్వారును
విడనాడి పోయిరి——బిడ్డయు, సతియు;
ఒక్క మాసములోన, యొక్క రీతిగనె,
నా ప్రాణములు రెండు నను వీడిపోయె.
వాటికోలు తాఁకు వడినట్లు మనసు
గాయమై పడరాని కాఁకియం బొందె,
ప్రాణములచే బాధ పడియుంటిఁగాని,
కత్తికోఁతలచేతఁ గలఁగితింగాని,
యట్టి కాఁకియుఁ బొంద నానాఁడుఁ గూడ.
భరియింపరాని యా బాధకు నెట్లు
ప్రాణముల్ నిలిచెనో వచియింపలేను.
దైవవిలాస మింతయు నంచు నెట్లొ
యనుభవించితి దాని;——

*   *   *   *   *

అనుభవించితిని.

తనవిలాసం బంచుఁ దలపోయుకతనఁ
బరమేశ్వరునకు నాపై జాలి కలిగె;
తన ప్రేమయే యెందుఁ గనుపట్టఁ జేసి,
యిహసుఖంబుల చెంత కేఁగఁబోనీక,
నా యింద్రియములకుఁ జేయూత యిచ్చి,

తన కధీనంబులై తనరఁగాఁ జేసి;
నిర్మలానందంబు నింపి నామదను,
బూర్వవ్రణము మానిపోవుచుండఁగను
ప్రేమతైలపుఁబూఁత ప్రీతిఁ జేయుచును,
ప్రేమౌషధంబును ప్రీతి నిచ్చుచును,
నామీఁదఁ గనుఁగల్గి ననుఁ బ్రోచుచుండె.

* * * * *

మానఁబాఱుచు నుండె మనసులో వ్రణము;
మాసిపోఁజొచ్చెను మనసులో వ్యథలు;
తలపోయ మానితిఁ గలికిబిడ్డలను;
దేవుని ప్రేమయే తెలియుచునుంటి;
మునివతంసము లైన నెనయఁగా లేని
యింద్రియాతీతమై యే పొందుచుండు
శాశ్వతానందంబు సమకూర్చుకొఱకు
నాపైని జాలిచే నా యింద్రియములు
తన కధీనంబు లై తనరంగఁ జేసి
తన ప్రేమ చవి చూపి, తనివొందఁ జేసి,
పరమేశ్వరుండు కాపాడుచు నున్న
యీసమయంబున నీరీతి నాకు
నిట్టిదృశ్యం బేల యెదుటఁగన్పట్టె;

పాలవెల్లి

నిదురింపనీయక, నిలువంగనీక,
తిననీక, మననీక, నను బాధపెట్టి
మానఁబాఱుచు నున్న మహితవ్రణంబు
మేకు గట్టిగఁ గ్రువ్వ మేల్కొన్న రీతి
రేఁగిన దక్కటా—రేఁగిపోయినది!
ఏల నా కీదృశ్య మిట్లు కన్పట్టె!
ఏల నా కీవ్రణం బిటు రేఁగిపోయె!
కాఱుచు నున్నరక్తంబును జూడు!
కనరావు కన్నులు, వినరావు చెవులు;
ప్రాణముల్ తావులఁ బాయుచు నుండె;
భరియింపలే నింక భరియింపలేను;
ఇందాక నాచెంతనే యున్ననీవు
కనఁబడ విప్పుడు కారణం బేమి?
వ్రణవైద్యుఁడవు గదా, పాఱిపోయెదవె?
రమ్ము వేగము రమ్ము,రమ్ము నాతండ్రి!
రమ్ము నీప్రేమతైలమ్మును దెమ్ము!
లెమ్ము, నీప్రేమౌషధమ్ము నా కిమ్ము!
వడి లెమ్ము, వడి రమ్ము, వడిఁ దెమ్ము తండ్రి,
తనువుపైఁ జేతనత్వం బున్నకతన
భరియింపఁజాల నీబాధ నాతండ్రి!

మొదటఁ బ్రేమానుగ్రహమ్మును బ్రాణసఖి.
చేతనత్వంబు పోఁజేసి, దూరాన్నైన
బ్రేమశైలముఁ జూపి, నిలిచిన నన్ను,
నాబాధలను బాపి, నన్ను రక్షించుము,
నాతండ్రి, నాయయ్య, నను గన్నతండ్రి,
చాలును, జాలును, జాలి చూపుము
మని యిట్లు ప్రార్థింపఁ బ్రార్థింప నావరుఁ,
'గోకో' యనుచు నొక్క-కూఁతయు విన్పించెను,
కొమ్మకొమ్మదె ప్రేమ కొమ్మగాఁ బరిగె
పరమేశ్వరుండు నాపై జాలి చూపి
తన ప్రేమ నాపైని దనరంగఁ జేసి,
వ్రణబాధ తగ్గించి, పండువెన్నెలను
దనప్రేమతత్త్వ మంతయు నాకుఁ జూపి
యనుభవింపఁగఁ జేసె నా సందేహము.

*　　*　　*　　*　　*

*　　*　　*　　*　　*

ప్రకృతిసౌందర్యసంపత్తి యెట్టిదియొ,
పరమేశుప్రేమప్రభావ మెట్టిదియొ,
అనుభవించినవాఁడు సాక్షి యొక్కండె.

గులాబి

ప్రకృతిసౌందర్యంబుఁ బరికించువేళఁ
బురుషునిమహిమంబు పొడసూపుచుండు;
పురుషునిమహిమంబుఁ బరికించువేళఁ
బ్రకృతిసౌందర్యంబు రహి నించు చుండు;
ప్రకృతిపూరుషు లేకభావంబు నొంది
యద్వయానందంబు నందించువేళ
నష్టంకు లెన్నియో యవతార మంది
యనుభవింపఁగనీక యూరటపెట్టు!
గురు వాక్యుఁడే దానిఁ గొనసాగఁజేయు
ననుభవించినవాఁడె సాక్షి దీనికిని.

* * * * *

శ్రీ మించుమించులన్ జెన్నారుఘనులు
జీవనంబు లొసంగి, చింతఁ గోల్పుచ్చి,
సరసుఁ బోషించుసమయ మేతెంచె.
అనవద్యు లైనట్టి యఖిలభూజనులు
వసులాభ మొందు భవ్యదినంబు లయ్యె;
కడుపార నన్నంబుఁ గల్గింపఁ జాలి
కన్నపండువు గాఁగఁ గన్పట్టు చున్న

వరలక్ష్మిఁ బూజించి, భక్తిఁ జూపింపు
శ్రావణీశుక్రవాసర మేఁగుదెంచు.

భక్తిపై ననురక్తి, శక్తిపై భక్తి
నొక్కరీతిగఁ జిత్త మువ్విళు లూరఁ
బిండివంటలతోడ విసుపులేకుండ
భుజియించి యాయాసమును బోవ నాడ
నిలు వీడి, దవ్వుగా నెందేనితిరిగి,
సాంధ్యకృత్యంబులు సరవిఁ గావించి,
పరమేశనామ సంస్మరణంబుతోడఁ
బ్రణవజపంబుతో వడివడి గాఁగ
నింటికి నొక్కండ నేతెంచు చుంటి.

దరియయ్యె మాయిల్లు; ద్వారంబునందుఁ
దియ్యమామిడిబంటు తేఁకువన్ నిల్చి
భయమును జూపి, కావలిఁ గాచు చుండె;
మామిడిబంటుసేమంబు నెఱింగి
ద్వారంబు దాటి లోపలి కేఁగు చుంటిఁ
గన్నుపండువు గాఁగఁ గన్పట్టె నెదుటఁ
గూర్మి మీఱఁగ నొక్కకొల్వుకూటంబు.

*   *   *   *   *

*   *   *   *   *

ఇరుగెలంకులను గన్నేరుకన్నెబంట్లు
పూలమైమఱువు లింపులు గుల్కఁ దాల్చి
సారంగరాగవిస్తారంబు మీఱఁ
గైవారములు ప్రీతిఁ గావించు చుండ
విరివింటిజోదు లన్ బిరు దొందుబంట్లు
మల్లియల్ బారు లై మన్ననల్ సేయ,
నాతపత్రము కేల సంగుగాఁ బూని,
పోకబోదియ సేవ పూన్కి మైఁ జేయఁ,
దెలిపూలచామరంబులు సేతఁబూని
గరుడవర్ధనములు పరిచర్య సేయ,
సంపెంగ విరజాజి సన్నజాజులును!
బారిజాతము నందివర్ధనంబులును,
జేమంతి మొదలైన శృంగారవతులు
పూవు లాకులును జేఁ బూని నిల్చుండ,
నారికేళాంగనల్ నల్లడం బట్టు
నుల్లభం బన నొప్పి, తెల్లజుక్కలను
గోనబులు గుల్కునల్లని యంబరంబు
క్రింద వెన్నెల లీను చందురుం డన్న
కాచవిద్యుద్దీప కళికవెల్గునను
రంగుఁబూవులతోడ రాణ నొప్పారు

నాకుఁ బచ్చనిచీర [illegible]
తనతావి, తన[illegible], తన [illegible],
రాణులు [illegible]
లలితపల్లవపాణి, [illegible]
విరుల కల్లను [illegible]
యుభయముద్రను [illegible] ముస్సుఁ
గొల్వుండె నాకొల్వు[illegible].

* * * * *

కొల్వున్న విరిరాణి [illegible]
భయవినయములు సంభ్రమమును గూడి
ముప్పిరి గొనుచుండ, ముందుకు వచ్చి
సాష్టాంగముగ నమస్కారంబు చేసి
సభ యెల్ల నొకసారి సింహాసనం [illegible]
దిలకించి, యెదుటనే చెంగున నున్న
పచ్చికపట్టుపై భద్రాసనమున
భక్తిమైఁ గూర్చుండి, పరమమౌనమునఁ
జేమోడ్చి, యేమియో చింతించుచుంటి;
ఇంచుకసేపు చింతించుచు నుండ,
స్వాంతంబు విరిరాణిపై నిల్చిపోయె.

* * * * *

పా ల వె ల్లి

కొలువునం దంతటం గూడి యున్నట్టి
పరివారముల్ స్తోత్రసంఘమును దప్పి
విమలసాంద్రం బైన వెల్గు నెన్నడుమ
విరిరాణి యొక్కతే విలసిల్లు చుండ
చెదరుపాటింతేని చేరంగనీక
విరిరాణి యొక్కతే వీక్షించు చుంటి.
వీక్షింప వీక్షింప విరిరాణిపైని
నాదుచిత్తంబు లగ్నంబు కాఁజొచ్చె.

* * * * *

చిన్నారి పొన్నారి చిగురుప్రేంగ్గములు
కదలాడు చుండఁ జక్కనిదిక్కు నైన
నేణురావము వెల్ల వినఁబడు చుండె.
మంచుఁదుంపురులతో మూసి, మందముగ
విరిగందవాడిఁ బూని, పిల్లతెమ్మెరలు
గంతు లాడుచును జెంగట నాడుచుండె.
ఆపాట లాయాట లరయుచు నుంటి
నింద్రియంబుల వెల్ల నేకత్వ మందె.
కనులతో వినుచుంటిఁ గనుచుంటిఁ జెవుల;
నాలుకతో వాసనలు చూచు చుంటి
ముక్కుతోఁ దాఁకుచు మురియుచు నుంటి

తనువుతో వినుచుంటిఁ గనుఁగొంచు నుంటి
నేయింద్రియమ్ములతో నేమియు నెఱుఁగ
నేయుచు నుంటినో చెప్పఁగఁ జాలఁ
గను ముక్కు చెవులను తనువు నాలుకయు
నన్నియు నొక్కఁడై యానంద మునఁగె.

*　　*　　*　　*　　*

*　　*　　*　　*　　*

విరిరాణియందంబు వీక్షించు చుండి,
నిశ్చలధ్యాననిర్నిద్రభావమునఁ
గొంతసేపీరీతిఁ గూర్చుండి యుండ
విరిరాణి వేఱొక్కవిధముగాఁ దోఁచె.

వేణుదండము చేత వింతగాఁ బట్టి
యంగుళు లార్చుచు, నందంబు మీఱ
నూఁదుచుఁ బ్రణవంబు పాదుకొల్పుచును
మంద్రమధ్యమతారమహిమముల్ సూపి
తానమానమ్ముల గానమ్ము సేయు
తతదీప్యమానసుందరవిగ్రహంబు
కనుపట్టుచుండె నాకన్నులయెదుట
విరిరాణి యీరీతి వింతగా మాఱి
యననుభూతానందమందు నన్ ముంచె.

ఆదివ్యవిగ్రహం బటు చూచు చుండి
యాఁడుదో, మగవాఁడో,యనుకొంచు నుంటి;
అనుకొను చున్నప్పు డంతలోపలనె,
రాధరూపం బట్లు రాజిల్లె నదియు;
అహాహా, రాధాయంచు నను చున్నయంతఁ
గృష్ణరూపం బట్టి యెదుటఁ గన్పట్టె;
అహాహా, కృష్ణా యంచు ననఁబోవు చుండ
మఱల రాధగ రూపు మాఱి కన్పట్టె;
రాధయో, కృష్ణుఁడో, గహిఁ జూడలేక,
కృష్ణుఁడో, రాధయో, యెఱుఁగంగ లేక,
చిత్తమిట్టట్టులు చెదరుచు నుండ,
నొకమార్పు నాలోనె యుదయంబు నందె
రాధ నై దృశ్యంబు రాజిల్లు చుండ,
నేనె కృష్ణుం డన్న యెఱుక కన్పట్టె;
కృష్ణుఁ డై దృశ్యంబు ప్రీతి నింపంగ
నేనె రాధ న టన్న యెఱుక కన్పట్టె;
వేణువు నాచేత వెలుఁగుచు నుండె.

మంద్రమధ్యమతారమహిమముల్ వెలయఁ
దానమానముల నన్యూనంబు గాఁగ
దృశ్యం బొనర్చెడు దివ్యగానంబు

ననుకరించుచు నాకు ప్రత్యేకముగ నొసంగిన
చందాన గానంబు సేయుచున్న సురాళి
దృశ్య మీరీతిని దివ్యగానంబు
గావించి కావించి నటనముం దా నవశ్య-
యానందనృత్యంబుఁ జూపుచు గావింప.
ఆనృత్యమునకు నేయనుసూచన ప్రకార
నృత్యంబు గావింప నే మునుపటివలె.
దృశ్యంబు నేనును బ్రేమను మీరంగ
ననుసూచన మైనసౌశ్యము సేయు చుండె
దనవైపు దృశ్యంబు నను లాగఁ బోవ.
దృశ్యంబు రాధయై నేను గృష్ణుండుగ,
దృశ్యంబు కృష్ణుఁడై నేను రాధగను,
నొండొరులను వీడి యుండంగ లేక
విమలసాంద్రానందవిభవంబు గాంగ
నాలింగన మొనర్చునట్లు కన్పట్టె.
ఆలింగనంబు దృశ్యంబుతో నిట్లు
గావించి, నిర్మలాఖండనిశ్చలము
హాద్వైత మైన బ్రహ్మానందమందు
మునుఁగుచుఁ దేలుచు మునుఁగుచు నుంటి.

*   *   *   *   *

ఎంతసే పుంటినో సుఖముంగ నిమ్నాబ్ధి
ఇంతలో — అక్కటా — గోకతంబుననో
ఎవ్వరో వెనుకకు పిల్చినట్లయిన
జన్మాన నొక్కింత చైతన్య మబ్బ.
చైతన్య మబ్బిన సమయంబునందు
గాఢాంధకారంబు గప్పి నట్లైనది.
లేవనయ్యెఁ జుక్కలు; లేఁడయ్యె రాజు
వెన్నెల లేదయ్యె - వెలుఁగు లేదయ్యె.
ఆకాశ మంత మేఘావృతం బయ్యె!
నలుగెలంకులను గన్పట్ట దేమియును ;
చిటపాట పడుచుండె చినుకులగములు;
విరిశాఖి కౌఁగిలి వీడుచు నుంటి
కాలసర్ప మొకండు కాలఁ దాఁకుచును
ప్రాకిపోవుచు నున్నపగిదిఁ గన్పట్టె.
ఎవ్వరు న న్నిట్లు పిల్చిరో యంచు
వెనుకకు దిరిగి నే వీక్షింపఁ బోవ,
మింటఁ దళుక్కన మెఱ పొండు మెఱసె;
మెఱపువెల్గునఁ గనుల్ మిఱుమిట్లు గొల్ప
దేదీప్యమానమౌ దేహంబుతోడ
ఋషివతంసుం డైన కృష్ణదాసుండు

కనుపట్టుచుండెను గన్నులయెదుట
కనుపట్టు చున్నట్టితేజములోపలను
పలు కొందు మత్కర్ణపర్వం బొనర్చి.
చచ్చియుందువు నేఁడు చచ్చియుందువుర,
బాలుఁడా, కొన్నాళ్లు బ్రదికియుండుముర;
చనిపోవ నీ కింక సమయంబు కాదు——
పలు కిట్లు మత్కర్ణపర్వం బొనర్చ
దృక్పథంబును బాసెఁ గృష్ణదాసుండు;
సంపూర్ణ మైనట్టి చైతన్య మబ్బె

*   *   *   *   *

*   *   *   *   *

వర్షంబు జోరనఁ బడుచుండె; నాదు
బట్ట లన్నియుఁ దడిసొత లైపోయెఁ
గాని లోనికిఁ బోవఁ గాంక్షింప నైతి
ప్రకృతిపూరుషు లైన రాధికాకృష్ణు
లద్వైత మైన బ్రహ్మానంద మిచ్చి
నను బ్రోచు చున్న సుంతయుఁ జూడలేక
మచ్చరంబున నన్ను మాయింపఁ జూచి
కాలసర్పము చెంతఁ గన్పట్టియుండఁ
గృపఁ బూని నాపైని గృష్ణదాసుండు

వ్రతివతంసుండు కారణదేహాచారి
కాపాడె ననుఁ గోరి—కాక యున్నప్పు
డే మానో నాగతి యీశ్వరా, యంచుఁ
దలపోసి తలపోసి తలఁకంగ నేల
గురుకృపచే సమకూరఁగా రాదె
యింకొక్కతరి నంచు నింటిలోపలికి
దడి యార్చుకొన మెల్లఁ దరలిపోయితిని

*   *   *   *   *
*   *   *   *   *
*   *   *   *   *
*   *   *   *   *

ప్రకృతిపూరుషులేక భావంబునొంది
యద్వయానందంబు నందించు వేళ
ననుభవింపఁగనీయ వడ్డముల్ పెక్కు
గురు వొక్కఁడే దానిఁ గొనసాగఁజేయు;
ననుభవించినవాఁడు సాక్షి యొక్కఁడె.



మర్గకొండ

ప్రకృతిసౌందర్యంబు పరికించు వేళఁ
బురుషునిమహిమంబు నరసెడు వేళఁ
బలు తెఱంగులుగ నిర్మితమైనయట్టి
యానంద మెంతయో యలరారుచుండు;
అనుభవించుచు నున్నయప్పుడు నేను
గవి నంచు భావించి వివరింప నెంతు,
నితరులం దనుషంగ నెంతును గాని,
తెలుపంబూనినదానిఁ దెలుపంగాలేను;
పదములు తడఁబడు, వడఁకు నాలుకయు,
వెనుకముందు లెఱింగి వివరింపలేను;
అనుభవించినవాఁడె సాక్షి దీనికిని.

* * * * *

శ్రీత్రయీమూర్తి, యాశ్రితచక్రపాలుఁ
డఖిలజగద్బంధుఁ డఖిలమిత్రుండు
సంతతసన్మార్గచరణదక్షుండు
ప్రాకటాశ్లేషాదరణబుద్ధి నొంది
పద్మినీమోద సంపత్కరుం డయ్యె.

మూఁడుమూర్తులకును మూలమై యొప్పు
ప్రణవమునం బైన భాస్వద్భక్తిరక్తి
సింహాధిరూఢ యై శ్రీకరం బమ్మ.
భూభృద్వంశసుతై పొలుపొందు ఘనులు
జీవనప్రదు లౌచుఁ జెన్నారు కతన
నాడుచుఁ బాడుచు నానంద మొసఁగి,
యమృతకుల్యాతతు లందందుఁ బాఱె.
నవనవకాంతుల నలుగెలంకులను
వరిలక్ష్మి యానందవారి నోలాడె.
వరిలక్ష్మిఁ బూజించి భక్తిఁ జూపించు
పరమపవిత్రమౌ హరిదినం బమ్మ!
హరిసతీపూజయు, హరిపూజ గూడి,
యొక్కదినంబున నొప్పారుకతన
ద్విగుణీకృతం బయి విలసిల్లె భక్తి.
భుక్తిముక్తు లొసంగి పోషించు నంచుఁ
బగ లెల్ల రక్తియు భక్తియుఁ జూపి,
శ్రీపతీశ్వరపూజ, శ్రీప్రసాదంబు
గావించి, సేవించి, భావించి యుంటి.
అనురాగ మొప్పు సంధ్యాకాల మమ్మ!
సాంధ్యకృత్యములయాచారంబుఁ దీర్చఁ,

ప్రకృతివైచిత్ర్యంబుఁ బరికించి చూచుచుఁ,
బరమేశనామసంస్మరణంబు బొనర్చ,
నుత్సాహ మొంది, గ్రామోపకంఠమునఁ
బాఱుచు నున్న కాల్వసమీపమునకు
నల్లనల్లనఁ బోయి, యచ్చోట నుంటి.

*　　*　　*　　*　　*

తూర్పుదిక్కునఁ దోఁచె దుర్గపర్వతము.

*　　*　　*　　*　　*

తన లేనిదినము దుర్దిన మంచు జనులు
తనకు నంజలు లిచ్చి కొనియాడుచుండఁ
బగలు కల్గియుఁ దమోభావంబు లేక
యరు లైన మెచ్చుకొన్నట్లు కృత్యంబు
లన్నియుఁ దీర్చి, లోకాంతరమ్మునకు
నినుఁడు పోవుచు నుండె; నిరుగెలంకులను
హరిఁ జూచి గిరిఁ జూచి యానంద మయ్యె.

*　　*　　*　　*　　*

ఖండచంద్రుఁడు మస్తకమ్మునందుఁ గ్రాలఁ,
గేశపాశముగ నాకాశంబు తోఁడఁ,
జటులోరువృక్షముల్ జటలట్లు వెలుఁగ,
ఝరిణులు సర్పభూషలరీతి నొప్ప,

సాగ్గేసుగతిం బోత్స సగ్గనర్వాణము.

* * * * *

జగ ములను సృష్టికర్మసంపదయాంబునకుం
డాను సాక్షిగ నుండి తనశక్తిం బూనిం
దనచేయుకర్మసంగతుల కేనెళ్ల
సాక్షి నైయుండి యొక్కదార్గానిసుం జేనుచు
సతతనిపాదము లంటి యుర్చనల్ సేసి,
తనకరమ్ములం బవిత్రములం గావించి,
మాయసంతానవస్తుం జరిగె నొంచెదను.

* * * * *

అంతం బ్రదోషవేళారంభ మయ్యె.

* * * * *

పాటు కాలువల శబ్దంబుగా నొప్పి,
రాచు వాయువుల స్పర్శంబుగా నొప్పి,
ప్రాలు పిట్టలను రూపంబుగా నొప్పి,
బాటు తేనియల రసంబుగా నొప్పి,
దాంగు పూవులను గంధంబుగా నొప్పి,
తన్మాత్రరూప మై ద్రవ్య మై యొప్పి,
మూండులోకములకు మూల మై యొప్పి,
నెన రొప్పం బ్రకృతియు నిండుంగా లుండె.

శాంతతేజంబున సాక్షి యై యొప్ప,
కొలు వున్న ప్రకృతిని గౌరి మెప్పింప,
దుర్గేశ్వరుండు సంతోషంబుతోడ
ధణాధణాంధణాలతోఁ దాండవం బాడె
తత్త్వమిత్యాదిశబ్దములఁ గొల్పుచును,
హరిమృదంగధ్వను లలమె నెల్లెడల.
నవనవకాంతుల నవకం బెసంగ,
నాకుపచ్చనిచీర యందం బొసంగ
వరిలక్ష్మి పాటలఁ బాడుచు నుండె.
స్వస్థానవాసు లై చనుభవ్యతరులు
సుమనశ్చయంబుతోఁ జుట్టుప్రక్కలను.
నిజకలాపాలికల్ నేత్రపర్వముగ
సభ్యు లై దరి నుండుచంద మింపారె.
భూభృద్వరుఁడు సర్వభూతేశ్వరుండు,
దుర్గాధిపుండు, ప్రదోషకాలమున
నారీతిఁ దాండవం బాడుచు నుండి,
రాణియై చెలువొందు ప్రకృతిదేవతకు
నానందసంధాయి యై వెల్గుచుండె.
దుర్గాధినాథుఁ డై తొలఁగాచుచున్న
రాజశేఖరుని నర్తనవిద్య చూచి.

తన్మయంబునొందఁ జిత్తం బంత నాకు.
తత్త్వమ్మటంచును ధ్యానించుచున్న
హరిప్రసక్తి నేనును హరి నైనయట్లు,
స్వస్థానవాసి నై భాసిల్లు నేను
సుమనోవిలాసి నై సొంపొందినట్లు,
సభ్యాంశ నై చూచు నందంబు తోఁచె.
అగాధహాసమునఁ దన్ను నటు చూచుచున్న
ననుఁ జూచి యూగుండు నగుమోముతోడ
నవ్యమార్గములఁ దాండవ మాడుచుండె.
జగ మంత యేకరీతిగఁ జూచు చుండి,
తన్మయానంద మందఁగఁ బోలు నైనఁ
బరమేశ్వరుని నాట్యవైదుషీమహిమ
నాకుమాత్రము యన్ననను కన్పట్టె.
ననుఁ జూచి మాత్రమే నాట్యం బొనర్చి,
నాకు నొక్కనికే యానందం బొసంగి,
యితరలోకం బేది యెఱుఁగనియట్లు
వర్ణనాతీత మా భావంబు కలిగె.
ఆరీతి దుర్గేశుఁ డాడుతాండవము
కనుఁగొని, ముద్వార్ధి మునుఁగుచు నుండ,
నేటొక్క దృష్టి హృద్వీథిలోఁ దోఁచె.

ప్రళయసంధ్యావేళఁ బరమేశ్వరుండు
సాక్షియౌ ప్రకృతి కుత్సాహం బొసంగఁ
దాండవం బాడుచుండంగ గన్పట్టె.
ప్రళయసంధ్యావేళఁ బ్రకృతి మూర్ఛంగఁ,
బరమేశ్వరుఁడు తాండవం బాడు చుండఁ,
నపు డందు నే నున్నయట్లు గన్పట్టె.
ప్రకృతిదేవతలోనఁ బ్రకృతి నైనట్లు
పురుషునిలో నేను బురుషుఁ డైనట్లు
రెండురీతుల నాకుఁ బ్రీతి గన్పట్టె.
ఈశుతోఁ దాండవం బే నాడుచుంటి
నింతితో సాక్షిగా నేఁ జూచు చుంటి
నెందుఁ జూచినను నేనే తోఁచు చుంటి!
బురుషుండ నే నంచు నరయుచు నుండఁ
బ్రకృతిలోపల నున్నపగిదిగాఁ దోఁచె.
ప్రకృతి నే నంచును బరికించు చుండఁ
బురుషునిలో నున్నకరణిఁ గన్పట్టె.
ఈశునిలోపల నింతిలోపలను,
వెలుపల లోపల నలుగెలంకులను,
నేనె తోఁచుచు నుండి, నృత్య మాడుచును,
సాక్షిగాఁ జూచుచు, నానంద మొంద—

అంతలో—అపుడె—దృశ్యము మాఱిపోయె.

*   *   *   *   *

*   *   *   *   *

బుధగురుప్రముఖవిస్ఫూర్తి లేకుండె.
ఎదుటఁ గన్పడు చుండెఁ గృష్ణమేఘంబు;
శిఖిశిఖాకార మై చెల్వొందె మెఱుపు;
వేణునాదం బయి విలసిల్లె గర్జ.
యమునాజలం బయి యంధకారంబు
వ్యాపింపఁగాఁ జొచ్చె నన్నితావులను;
కాళీయఫణి యయి కన్పట్టె గిరియు;
పెఱయొళ్లు నాగకాంతలుగా నెసంగె.
యమునాతరంగిణీహ్రదమధ్యమందు
శిఖిపింఛధరుఁ డౌచుఁ జెల్వొందుకృష్ణుఁ
డల కాళియాహిఫణాగ్రంబులందుఁ
దాండవం బాడుచందంబు కన్పట్టె
నాగకాంతల భయానందజం బైన
యాక్రందనధ్వని యలమె నెల్లెడల,
వరనారదోపేతపర్వతప్రాంత
జటులయానందంబు సాంద్ర మై యొప్పె
గోపికారామాదికోమలాకృతులు

శిఖరివ్రజంబును జేరి కన్నట్టు.
తన్మాత్రరూప మై తన రాగప్రకృతి
రాధికాకార మై రాజిల్లు చుండె.
రాధికాకార మై రాజిల్లుప్రకృతి
సాక్షి యై కనుఁగొంచు నానంద మొంద
సరసగంభీరసుస్వర మైనమురళి
మ్రోయించుచును నాట్యమును జేయుచున్న
కృష్ణసౌందర్యంబు ప్రీతిఁ గావించె.
ఆనృత్యమును జూచి యద్భుతం బంది
మఱి చూచి, మఱి చూచి, మఱి చూచి చూచి,
తన్మయం బయ్యెఁ జిత్తం బేకరీతి.
పర్వతప్రాంతానఁ బర్వతాకృతియు,
నారదసన్నిధి నారదాకృతియు,
గోపికాదుల ప్రోల గోపికాకృతియు,
ధరియించి, ధరియించి, తని వొందనైతి.
శిఖిశిఖారూప మై శిరమునం దుంటి,
మురళీనినాద మై మోవిఁ జేరితిని.
గాని, యింకను దృప్తి కాలేదు నాకు.
ప్రకృతిరూపం బైన రాధికాకార
మును దాల్చి సాక్షి నై కనుఁగొంచు నుండ,

సంకల్ప మొక్కటి జనియించె నాకు.
రాధ నై నృత్యంబు రహిఁ జూచు చుండఁ
గృష్ణుండ నై యాడ నిచ్ఛ జనించె.
కృష్ణరూపంబున నృత్యంబు సేయ
రాధ నై పాడంగ రాగంబు పుట్టె.
ఇంతలో నింకొక్కదృశ్యంబు తోఁచె.

* * * * *

ప్రళయకాలంబునఁ బ్రకృతి యంతయును
నేక మై సాక్షి నై వీక్షించు చుండఁ
గాలసర్పఫణాగ్రమున రంగమందు
నాట్యం బానర్చు నటరాజమూర్తి
సాక్షాత్కరించె నాస్వాంతంబునందు.
నేను నే ననునట్టినేను నే నైతి
నే నైతిఁ బురుషుండు, నే నైతిఁ బ్రకృతి;
ప్రకృతిపూరుషు లైక్యభావంబు నొందు
నర్ధనారీశ్వరుం డైతి నంతంత,
హరిహరాకృతిఁ దాల్చి యలరారు చుంటి,
నద్వయంబైన బ్రహ్మాకృతిం దాల్చి
చిద్రూపి నై యుంటి; * * * *
* * * * * * * చెదరెఁ జిత్తంబు,

తలచూపెఁ గొంత చైతన్యంబు నాకు.

*   *   *   *   *

*   *   *   *   *

తొలుతఁ బచ్చికపైన నింబుచున్న నేను
తెపతెప నీటిలోఁ దేలుచు నుంటి.

వర్షంబు జోరనఁ బడుచుండె మీఁద;
వెల్లువ జోరున విలసిల్లెఁ గ్రిందఁ;
జిమ్మన సంతతం జీఁకటుల్ గ్రమ్మ;
నలుగెలంకులను గన్పట్ట దేమియును,
గుండియల్ తటతట గొట్టుకొం చుండె;
ఎందు నే నుంటినో, యెటు లుంటినో కో,
యే మౌనో నాగతి యెఱుఁగ లేనయ్యె.
పరమేశ్వరుని మనఃపద్మమం దుంచి,
యాత్మభారం బంత నతనిపై వైచి,
యంధకారమునందు నద్భుతం బైన
జ్యోతిఃస్వరూపంబుఁ జూచుచు నుండి,
యతిభయంకర మైనయానందవారి
మునుఁగుచుఁ, దేలుచు, మునుఁగుచు నుంటి.

*   *   *   *   *

*   *   *   *   *

చచ్చుఁ జచ్చు నటన్నశబ్దంబు వచ్చె,
లేను లే దనునొక్కనాదంబు వచ్చెఁ;
లోఁ దైన వెల్లువలో మునుంగుచును,
తేలుచు మునుఁగుచుఁ దేలుచు నున్న
నన్నుఁ జేతులఁగోడ సుడుమను బట్టి
పై కెత్తి యొడ్డునఁ బడవైచి రెవరొ.

* * * * *

చయ్యన మఱికొంత చైతన్య మబ్బె.

* * * * *

నీటిలోఁ బడి మృత్యునికటంబు చేరఁ
గా నున్న నాపైని గారుణ్య మంది
దరిఁ జేర్చి కాచినధన్యుఁ డెవ్వండొ
యనుకొంచు వెనుకకు నరసి చూడంగ
మెఱసెఁ దళుక్కున మెఱపొక్కఁ డపుడె.
దృక్పథంబును బాసెఁ గృష్ణదాసుండు

* * * * *

సంపూర్ణ మైనట్టిచైతన్య మబ్బె.

* * * * *

* * * * *

ఆకాశ మంత మేఘావృతం బయ్యె;
గాఢాంధకారంబు గప్పె నల్దెసల;

కాల్వ పాఱుచు నుండె గట్టులం దాసి;
తడిసినబట్టలు, వడఁకెడు కాళ్లు
కొయ్యవారిన మేను గూడి బాధింప
నింటికి నొక్కండ నేతెంచు చుంటి.
కనఁబడ కున్నట్రోవను జూచి నైనఁ
దలఁ పొందఁగా లేక, జలమధ్యమందుఁ
గొట్టుకొన్నప్పటి ఘోరసంక్షోభ
మొక్కండే యూహించుచుంటిఁ జిత్తమున.

* * * * *

* * * * *

హా పరమేశ్వరా, హా కన్నతండ్రీ,
ననుఁ గన్నతండ్రీ, యనాథనాథుండ,
చిత్రంబు నీచర్య, చిత్రంబు తండ్రీ,
యాపదుద్ధరణకార్యంబు చిత్రంబు,
ని న్నెందుఁ జిత్తాన నిలిపి నే నుందు,
భక్తుండ నైననాపైఁ గటాక్షంబు
పలుతెఱంగులఁ జూపి యలరించినావు,
నీవు న న్నరయనినిముసంబు లేదు;
నీవు నన్ బ్రోవనినిముసంబు లేదు;
కాని, సంపూర్ణ మహాకరుణను జూపి,

ఘనుమనోరుమాత్రమే ననుఁ బ్రోచినావు.
మనసులో మనసుగా మనియున్నయట్టి
తనువులోఁ దనువుగాఁ దనరారినట్టి
యాత్మలో నాత్మగా నలరారినట్టి
ప్రాణేశ్వరిని నాకుఁ బాసియున్నట్టి
యాభయంకరవేళయం దొక్కమాఱు,
పాఱువెల్లువలోనఁ బడి జీవితాశ
విడిచి, కాల్సేతులు విసరుకొంచున్న
యాభయంకరవేళ నిపు డొక్కమాఱు
పూర్ణమోదంబును బొందించినావు;
ఆపదలం బాపి యరసి కాపాడు
అప్పటి శాంత మహా నానంద మద్ది
యానంద మైనచందానఁ గన్పడదు.
ఆపదలో మున్గినపుడు నిన్ దలఁచి,
యాత్మభారము నీకు నర్పించువేళ
నతిభయంకర మైనయాకృతిం దాల్చి
డెందానఁ గల్గునానంద మానంద
మట్లు—సంపూర్ణ మహానానంద మట్లు—
అద్వైత మైనబ్రహ్మానంద మట్లు—
కనుపట్టు చుండును గాన నా కట్టి

యానంద మిచ్చి న న్నాదరించితివి.
నీకుఁ గృతజ్ఞుండ, నీకు భక్తుండ,
నీకు సేవకుఁడను, నీకు దాసుండ,
ననుచు నేమేమియో యనుకొంచు ననఁ
గృపఁ బూని నాపైని గృష్ణదాసుండు
వ్రతివతంసుండు కారణదేహాచారి
నన్నుఁ గాపాడుచు నున్నచందంబు
తలపోసి, గురువు లందఱకు నైజంబు
గా నొప్పునిష్కామకరుణకు మెచ్చి,
యెల్లనల్లన నింటి కరుగుదెంచితిని.

* * * * *
* * * * *
* * * * *
* * * * *

ప్రకృతిసౌందర్యంబుఁ బరికించువేళఁ
బురుషునిమహిమంబు నరసెడువేళఁ
గలుగుభావము లన్ని తెలుపఁగాఁజాల;
అనుభవించిన వాఁడు సాక్షి యొక్కండె.

అ ల సి పో యి తి ని

అలసిపోయితి నయ్యో, అలసిపోయితిని,
కటకటా నీ కింత కాఠిన్య మేల ?

* * * * *

తిరిగితిఁ దిరిగితిఁ దెరవు లన్నియును;
వెదకితి వెదకితి వేసారిపోతి;
ఏమూల నుంటివో యాచలం బేల,
యెందు దాఁగుంటివో యేల కన్పడవు ?

* * * * *

అలసిపోయితి నయ్యో అలసిపోయితిని,
కటకటా నీ కింత కాఠిన్య మేల ?

* * * * *

గట్టుపైఁ బుట్టపైఁ గాల్జారి జారి
పడుచు లేచుచు ముండ్లబాట లన్నియును
వెదకితి వెదకితి విసివిపోయితిని,
దిరిగితిఁ దిరిగితిఁ దెరవు లన్నియును;

* * * * *

అలసిపోయితి నయ్యో, అలసిపోయితిని,
కటకటా నీ కింత కాఠిన్య మేల ?

* * * * *

ఆకసంబున మబ్బు లలముకొన్నపుడు
చీకటి యంతటం జెనరియున్నపుడు
వర్షంబు బోరనం బడుచున్నయాపుడు,
తిరిగితిం దిరిగితిం దెరవు దప్పితిని;

*   *   *   *   *

అలసిపోయితి నయ్యో అలసిపోయితిని,
కటకటా నీ కింత కాఠిన్య మేల?

*   *   *   *   *

గాలి వీచుచు భీతిం గలిగించువేళ
చెట్టుకొమ్మలు మీఁద నట్టాడువేళ,
ఊపి రాడక చిత్త ముస్సు రనువేళ,
వెదకితి వెదకితి వేసారిపోతి;

*   *   *   *   *

అలసిపోయితి నయ్యో, అలసిపోయితిని,
కటకటా నీ కింత కాఠిన్య మేల?

*   *   *   *   *

ఏవంక నుండియూ వెలుఁగు లేదయ్యో,
త్రోవ తప్పితి నయ్యో, త్రోవపా టయ్యో,
త్రోవ చెప్పినవాఁడు తోడ రాఁడయ్యో,
ఈవేళ నా కేల నిట్టిపా టయ్యో!

*   *   *   *   *

అలసిపోయితి నయ్యో, అలసిపోయితిని,
కటకటా, నీ కింత కాఠిన్య మేల?

మో హి ని

ప్రకృతిసౌందర్యంబుఁ బరికించువేళఁ,
బురుషుని మహిమంబు నరసెడువేళ,
విస్మయంబు లై త్రోచుఁ బ్రేమతత్త్వంబు;
తల్లి నై, సహచరి నై, తనయ నై యొప్పి
ప్రకృతి యానందంబు పరగించు చుండఁ
గొడు కగు, మగఁ డగు, వడిఁ దండ్రి యగుచుఁ
బురుషుఁ డానందంబుఁ బొందుచు నుండు;
ప్రకృతిపూరుషు లైక్యభావంబు నొంది
యద్వైత మైనబ్రహ్మానందమందు
మునుఁగుచుఁ దేలుచు, మునుఁగు చున్నపుడు
కోటిజన్మము లిట్లు కోరుచు నుందు;
అనుభవించినవాఁడు సాక్షి దీనికిని.

*   *   *   *   *

*   *   *   *   *

శ్రీసర్వమంగళాకృతిఁ దాల్చుచుండి,
యార్యాభిధేయభవ్యయశంబు నొంది,
తగునపర్ణత్వంబు తరిగిపోకుండ
నన్నపూర్ణఖ్యాతి నతిశయం బంది,
యర్థినతత్త్వ మన్వర్థ మై యొప్పఁ

దన్నుఁ గొల్చుచు నున్నవానఁ దన్ను మిన్నఁ
బ్రోవంగఁ దలఁపొందిఁ బ్రోట మీఱంగఁ
దనువునఁ దను విచ్చి దాని వరింపఁ జేసి,
మనసున మన సిచ్చి మని యుపాసఁ జేసి
యాత్మ నాత్మ యొసంగి యాలింగనఁ జేసి
తనశివాభిఖ్యాతి ధన్య మొనర్చు
బుధగురుశేఖరభూరియశుండు,
సర్వజ్ఞుఁ డైశ్వర్యసహితుండు హితుండు,
క్షీరంబు శర్కరం జేరి యున్నట్లు
లేకరూపంబున నింతితోఁ గూడి
యేక మై యొప్పారునీదివ్యమహిమ
యెఱింగి దేవునిఁ గొల్వ నేర్పడ్డదినము,
శివరాత్రి యను పేరఁ జెలువొందుదినము,
మాఘకృష్ణచతుర్దశీఘనదినము,
చను దెంచి నాకు నుత్సాహం బొసంగఁ
దనివి తీరఁగ నీశుఁ దలఁచితిఁ గొలువ.

* * * * *

ఈశుఁ గొల్వఁగ నెంచి, యిలు వీడిపోయి
యందందుఁ దిరుగాడి, యల్లన నడచి,
యబ్ధిఁ జేరితిని సంధ్యాకాలమునకు.

సంజ కెంజాయలు సొగసులుగ లాగుచు
సంధ్యాబాలిక ప్రతిబింబించు చుండె,
పున్నమ చెన్నును కాంతిపూర్ణస్ఫూర్తి నొసంగ.
అంతట నీ యుర్వియందు నంధకారంబు
వ్యాపించెను రాత్రి వచ్చె నన్ని తారలును.
ఆకాశమును నలుగసీలిమయము,
వనభూభాగములును నలుగసీలిమయము,
అంధకారంబును నలుగసీలిమయము,
మూఁడులోకములయందు ముక్తజీవులుగ
నేకమై మనము కాఱు గప్పించె.
మూఁడులోకములయందు ముసిసి యున్నట్టి
పరమేశ్వరుని మనోభావంబువోలె
మూఁడు గుణంబులు ముసిసియున్నట్టి
యంధకారంబున నద్భుతంబైన
జ్యోతిఃస్వరూప మత్యుత్సాహ మొసఁగె.
లోకజాలమ్ములు, లోకనాయకులు.
లోకస్థులుండఁగ, నలోకమైనట్టి
యంధకారంబున కవ్వలి త్రోవ
నాదిత్యకాంతి నేకాకార మగుచు
నలరుదివ్యజ్యోతి యద్భుతం బొసఁగె.

ఆరభటీవృత్తి నలుగు తాండవమును,
కైశికీవృత్తిసంగతమౌ లాస్యంబు,
అంగవిక్షేపవిద్యాను నృత్యంబు
వివిధరసంబుల వెలయునాట్యంబు
నలుదెఱంగులనృత్తనైపుణిం జూపి,
నృత్తానువృత్తమై నెగడుచందమున
మంద్రమధ్యమతారగమహిమముల్ మెఱయ
భావానురూపమై నెగడురాగంబు,
రాగానురూపమై ప్రబలుభావంబు,
ప్రకటించి గీతవైభవములం జూపి,
గీతానురూపవిఖ్యాతరీతులను
దత్త్వమిత్యాదిశబ్దములఁ గొల్పుచును,
రాగభావములమార్గములందు నిలిపి,
లయయుక్తవాద్యలీలలఁ గోరి చూపి,
వాద్యవైభవముల వాసి నొప్పారు
నృత్తగీతంబులనిపుణతల్ వెలయు
తౌర్యత్రికంబు నందంబు మీఱంగఁ
బ్రకటించి, భావముల్ రసములు నొకటఁ
వివిధభేదంబుల వివిధరీతులను
వెలయించు చున్నట్టివిచిత్రాతతుల

క్రీడావిశేషముల్ ప్రీతి గావించ.
అగ్ని కాసారములోనియుద్భాసిత పైస
సాక్షాత్తేజస్స్వరూపంపుఁ జోద్యంబుగనుము
వీచి కహస్తాంగుళిభాసంబు సూచి
తన్మయం బయ్యెఁ జిత్తంబు బాల నాకు.
వీచికాహస్తంబు వీక్షించు చుండి,
తన్మయమున బైసంచి స్తంభంబను సంతో
షింతమానందంబు పిలుసిల్లు చుండె.
అంత నింతగ మాన్న లందేఁ జిత్తంబు.
లేవు తరంగముల్, లేదు సంద్రంబు.
లే దంధకారంబు, లేదు రావంబు.
కోటిభాస్కరు లొక్కచోటనే కూడి
భాసిల్లురీతి దివ్యజ్యోతి యొప్పె,
ఆజ్యోతి మధ్యంబునం దొక్కకోటి
మన్మథుల్ గుమికూడి మని యున్నరీతి
సౌందర్యరాశి యై జా నొందు చున్న
మోహినీరూప మా ప్రొలఁ గన్పట్టె.
కర్పూరకస్తూరికాగంధములకు
భిన్న మై యున్న నెమ్మనిగంధంబు
పృథ్వీస్వరూప మై ప్రీతి నింపంగ,

మాలవశ్రీ

జాలు జాలుగఁ బెక్కు— [illegible]
లావణ్యరసము [illegible]
తళుకుతళుక్కని [illegible] గాంచినను
తనుకాంతి తేజోవిలాసములు [illegible],
సరసశీతలమ్మగు [illegible]
చూపులు [illegible],
గిలదు తే దను [illegible]
గగనతలంబును [illegible],
భూతపంచకములు [illegible]
యందమంతయు నొక్క [illegible],
మూడులోకంబుల మోహింపఁ జేయు
నామోహినీరూప మటు చూచిచూచి
మోహజాలంబున మునిఁగితి నేను.
మోహినీరూపంబు ప్రేమఁ గన్గొనుచు
మోహజాలంబున మునిఁగిపోవుచును
జెదరని బెదరని చిత్తంబుతోడఁ
గదలక మెదలక * * * *
* * * * యెదుటఁ గూర్చుంటి..
కదలక మెదలక కనుచున్న నన్నుఁ
గదలక మెదలక కనుచుండెఁ గాంత.

ఏలవల్లి

కాంత నిశ్చలబుద్ధిఁ గనుచుండు నన్ను
నేను నిశ్చలాసక్తి నిలిచి గనుచుంటి ;
నేను మోహినిఁ మోహించి కనుచుంటి!
మోహిని యను నన్ను మోహించి చూచె;
నిశ్చలమై యుక్తిగ నిలుచున్న కాంత
నిశ్చలాస్యము నుండి స్వస్థానముగ నడిపె.
స్వస్థానమున్నట్టిమై నగుమోము సంగాఁగ
దాక్షిణ్యముగ పాదంబులం గొల్చె.
హాస్య నేత్ర గ్రీవ హారిభేదముల
నభినయ మ్మొయ్యారించి యందంబు గొల్పె ;
భావరాగంబుల ప్రౌఢి చెన్నొంద
ననుపుంబు పుట్ట గానంబు గావించె;
భావానుగుణమైనవని రాగంబు,
రాగానుగుణమైనరమణి భావంబు,
తాళానుగుణము లై తనరారుచుండె.
భరతశాస్త్రప్రౌఢి పరిఢవిల్లంగ
నృత్త మిమ్మెయి నాచరించుచు నున్న
భువనమోహనరూపమును గాంచి కాంచి,
తన్మయంబయ్యెఁ జిత్తంబంత నాకు.
భువనమోహిని యైన మోహినిం జూచి,

మోహించి, మోహించి, మోహించి యంతఁ
దన్మయం బైనచిత్తము తత్తరింపఁ
గౌఁగిలింపఁ దలంచి, కాంత చెంతకును
వడివడివడిఁ గాఁగఁ బరువు లెత్తితిని.
పరుగెత్తి తనవైపు వచ్చున న్గాంచి
వడివడిఁ గాంతయుఁ బాఱిపోసాగె.
భువనమోహిని ముందుఁ బోవుచు నుండ
నింతిని వెన్నాడి యేఁ బోవు చుంటి.
పరు వెత్తి పరు వెత్తి వచ్చున న్జూచి
వడివడిఁ గాంతయుఁ బరు వెత్తు చుండె.
అలసియు సొలసియు, నాయాస ముప్ప
మెల్లమెల్లఁగ నేను మెలఁగుచు నుండ,
మెలమెల్లఁ జెంతనే మెలఁగె నింతియును;
మెల్లమెల్లనె చెంత మెలఁగుచు నున్నఁ
జిక్కె మోహిని, చేతఁ జిక్కె నం చెంచి,
వడివడి నింతిని బట్టుకోఁ బోవ,
వడివడి దవ్వుగాఁ బాఱె నింతియును;
కాంత చెంతకు రాఁగఁ గను నాశఁ బొంది,
కాంత దవ్వుగఁ బోవఁ గను వంతఁ బొంది,
యాశయు వంతయు నట్టిట్టు కొల్ప

స్వప్నావస్థయుయత్నాల యుగాదిగఁ జిత్తంబు.
మోహినిఁ గనుఁగొని మోహంబు నొంది,
మోహంబు నిండిన గుప్తస్నేహంబుతోడఁ
బట్టుకోఁ గౌఁగిటఁ బట్టుకో నెంచి,
పరు గెత్తి పరు గెత్తి పరు గెత్తలేక,
యాసయు పోసయు నాగాన నుండి,
యామూనమంగను సాభానాన నుండి,
నిట్టూర్పు నిగుడించి, నిలిచి, నిరాశ
ననునఁ గూలాపగినాస్యంద నగుచు
నతికరుణంబుగాఁ బ్రార్థించుచుంటి.
అతిదీన మైన నాయాలాప మింతి
యాలించి నాపైని జాలి చూపించె;
జాలి చూపించి నాసరస కేతెంచె;
సరస నాకౌఁగింటఁ జనవున నిమిడె.
కాంత కౌఁగిటిలోనఁ గలసి యున్నప్పు
డానందవార్ధి మున్గాడుచు నుంటి
నానందరూపుండ నై వెల్గుచుంటి;
నంతలోఁ గను విచ్చి యరసితి మరల.
మోహిని నై నన్ను మోహజాలమున
ముంచిన మోహినీపూర్వరూపంబు

పూర్వరూపమును లేక నపూర్వ మై యొప్పుచు.
తనువునఁ దను మఱచి తాని పోయినట్లు
మనసున మనసు మఱచి మని యుండినట్లు
ఆత్మైక్యమును బొందిన యోగి యైనట్లు
తలపోంది, యూరక నేఁ దన్ను మఱచినాఁడఁ
గాంచి కౌఁగిటఁ జేరి, కరములఁ బట్టుకొంచి,
యంతలోఁ దనరూప మదృశ్యమై పోవ.
మోహిని భార్య యై మోహపెట్టఁజేసి,
నేను భర్త నటన్న యుత్సాహమున నుండితి;
భార్యచందానఁ గన్పట్టు మోహినియు
భార్యాస్వరూపంబు బాసెఁ గనఁ క్షణము.

*   *   *   *   *

ప్రేమచూపులలోన వెలయుచు నుండఁ
జల్లనిచేతులు చాపి, కౌఁగింట
ననుఁ జేర్చి, తనివార నన్ను ముద్దాడి,
యననుభూతానందమందు నను ముంచె.
ప్రేమస్వరూప మై ప్రీతి నింపుచును
మ్రోలఁ గన్పడు చున్న మోహినిఁ జూచి,
సాష్టాంగముగ నమస్కారమ్ము చేసి,
"అమ్మ, నీ స్నేహమ్మె కరసితి నమ్మ,

నిన్నుఁ జూడఁగనుగొన్న—నిముసంబు నాకు
యుగ మగుచుఁ దోఁచు, నా కన్నమానె తల్లి;
తల్లినిసేవించు చాలు నా కమ్మ,
తల్లివినిమాపు చాలు నా కమ్మ—"
యనుచు నిన్నుఁ బట్టి, యమ్మపాదములు
శరణముగఁ బట్టుచుఁ గనుల నద్దుచును,
భక్తిపూర్వకముగను, ప్రేమపూర్వకముగ
నారింపఁగాఁ, మునుమునుఁ జూర్కొనుచు నుండె.
మాటలాడుటక్క— నీవిగా మాకు నింటియును.

* * * * *

ముద్దు గారుచు నుండెడి ముద్దు మోము;
ముద్దు గారుచు నుండెడి ముద్దుఁజూపులును;
ముద్దు గారుచు నుండెడి ముద్దుఁజేతులును;
ముద్దు గారుచు నుండెడి ముద్దుఁబాదములు—
ముద్దులమూట నైన బ్రేమ నిల్చున్న
ముద్దుబిడ్డను జూచి ముద మొందు చుంటి.
చిన్నారిపొన్నారిచిగురుఁజేతులను,
నవ్వుచుఁ జేరుచు, నన్నుఁ గౌఁగిలించి,
ముద్దాడు చున్నట్టిముద్దులబిడ్డఁ
గనుఁగొని, కనియును వినియును దొల్లి

యనుభవింపని సౌఖ్యారోగ్యసంపదమందు
మునుఁగుచుఁ దేలుచు మునుఁగుచు నుంటి.
ముద్దులు గురియుచు, ప్రేమ నిల్చున్న
ముద్దుబిడ్డను జూచి, సిగ్గు లాడుచును,
కౌఁగింట నిలుచుచు, కౌఁగిలించుచును!
అనను భూతానంద మందు మున్గాడి,
యలరారు చున్నట్టి దంతంత—వింత!
ఒకమార్పు కనుపట్టె నొక్క—సారిగను.

* * * * *

ఎదుట నొప్పుచు నున్నయింతిని జూడఁ
బరిపూర్ణ హృత్ప్రేమ పరగ నాయెదను.
కౌఁగిటఁ జేర్చితిఁ, గౌఁగిట నుంటి!
ముద్దాడు చుంటిని, ముద్దిడు చుంటి;
కాని సందేహంబు గలిగె నాయెదను.

* * * * *

మోహంబు గొల్పుచు ప్రేమాల నిల్చున్న
యింతి యెవ్వతెయొ, నే నెవ్వాఁడనొక్కొ—
యేర్పఱ్ప లేనైతి నించుకంతయును.
ముద్దుఁజూపులతోడ మురిపెంబు నింపి,
కన్నతల్లి యు టున్నకరణిఁ గన్పట్టె.

ముద్దుఁజూపులతోడ మురిపెంబు నింపి,
యాత్మేశ్వరి యటన్న యనువున నొప్పి.
ముద్దుఁజూపులతోడ మురిపెంబు నింపి
యనుఁగుబిడ్డ యటన్న హారువున నొప్పి;
పడఁతినై తల్లినై కడుఁ బ్రీతి నొసఁగి,
తల్లినై బిడ్డనై తనివొందఁ జేసి,
బిడ్డనై యింతినై ప్రియ మొందఁ జేసి,
వివిధవిధంబుల విలసిల్లు చున్న
ప్రేమస్వరూపంబు ప్రీతి మీఱంగ
ననుభవింపఁగఁ జేసి, యానందమందు
నన్ను ముంచుచు నుండ, నన్నిరీతులను
మగఁడనై కొడుకనై మఱి తండ్రి నగుచుఁ
బరిపరివిధముగాఁ బరిఢవిల్లంగ
నానందవార్ధి మున్గాడుచు నుంటి
నానందపీయూష మది గ్రోలు చుంటి
నానందరూపుండ నై వెల్గుచుంటి,
ఎంతసే పుంటినో యెఱుఁగ నిమ్మాడ్కి—

* * * * *

* * * * *

ఇంతలో నక్కటా, యేకతంబునన్

చప్పున నొక్కింత చైతన్య మబ్బె.
చైతన్య మబ్బినసమయంబునందు
గాఢాంధకారంబు గప్పె నద్దెసం—
తడిసిన ట్లుండె పాదంబులు రెండు— –
కెరట మొక్కటి వచ్చి కరుగుచు నుండె—
సంపూర్ణ మైనట్టిచైతన్య మబ్బె.
ఆకాశపథమున నలరునీలిమము
నబ్ధితలమ్మున నలరునీలిమము
నంధకారంబున నలరునీలిమము,
మూఁడుత్రోవలఁ గప్పె మునసి కన్నట్టు.
తరఁగలనురుగులు తళ్కుతళ్కనుచు
నంధకారముఁ జీల్చి యలరారుచుండె,
పాటలఁ బాడుచు, నాటలాడుచును,
గెరటంబు లెదుటనే క్రీడించుచుండె.

* * * * *

అట్టిచీఁకటివేళ నంబుధిచెంత
నొక్కండ నుండుట కుత్సహింపమిని
బరమేశుఁ దలఁచుచుఁ బరిపూర్ణభక్తి
నింటికి నొక్కండ నేతెంచుచుంటి.
చీకటి యంతటఁ జిక్కనై యుండె;

త్రోవ కన్పడ కుండఁ గ్రోవుంబా టయ్యె.
చిత్త మీశునిపైని జేరియే యుండ.
“హా పరమేశ్వరా, హా కన్నతండ్రి,
చిత్రంబు, నీచర్య చిత్రంబు తండ్రి!
ప్రకృతిపూరుషులరూపంబులు దాల్చి
చిత్రవిచిత్ర మై చెలువారు చున్న
ప్రేమతత్త్వంబును వివిధరీతులను
సంపూర్ణ మైనయుత్సాహంబు తోడ
ననుభవింపఁగఁజేసి, యానంద మిచ్చి
నిన్ను సేవింపంగ, నిన్నుఁ గూడంగ,
నిన్నుఁ జేరంగను, నిన్నుఁ బొందంగఁ,
దగురీతులను జూపి, తని వొందఁజేసి,
ననుఁ బ్రోచు చున్ననీసవ్యవైభవముఁ
గొనియాడ నేర్తు నే, కోటివే లైన
జన్మంబు లెత్తఁగా శంక నా కేల?
నీవు న న్మరయని నిముసంబు లేదు.
నీవు నన్ బ్రోవని నిముసంబు లేదు,
వివిధవిధంబులఁ బ్రేమ చూపించి
నన్నుఁ బ్రోచుచు నీవు ననుఁ జూచు చుండ;
నానందమే కాని యన్యంబు లేదు,

ఆనందమానస స్థితి యందు సంతసించును.
అనుచు నేమేమియో యనుకొందును, నవల,
అందియు నందక యూరూరించి పెట్టి,
దొరకియు దొరకక తొందర పెట్టి,
తనుఁ బట్టుకోఁ జూచి ననుఁ జేరరాక,
ననుఁ బట్టుకో నెంచి నా కందరాక,
యలయించి, సొలయించి, యూరించి పెట్టి,
యాయాసమం దొక్కయద్భుతం జూప
యానంద మిచ్చి, న న్నాదరించి యొప్పఁ
గనుఁగొన్న మోహిని కన్నులం గట్టి
నట్టులు కన్పట్టిన ట్లున్నకతన
జరిగిన దంతయు మఱచిపోలేక,
మఱిమఱి తలఁచుచు నఱిముఱి గొనుచు,
నల్ల నల్లన నింటి కరుగుదెంచితిని.

* * * * *

ప్రకృతిసౌందర్యంబుఁ బరికించు వేళఁ
బురుషునిమహిమంబు నరసెడు వేళ,
వివిధంబులై తోఁచు ప్రేమతత్త్వంబు
ననుభవించినవాఁడు సాక్షి యొక్కండె.
